60

# "రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు"

## (19:11-21)

మన గత పాఠము గొఱ్ఱెపిల్ల వివాహం చుట్టు తిరిగింది: "గొఱ్ఱెపిల్ల వివాహోత్సవ సమయము వచ్చినది; ఆయన భార్య తన్నుతాను సిద్ధపరచుకొనియున్నది" (19:7); "గొఱ్ఱెపిల్ల పెండ్లివిందుకు పిలువబడినవారు ధన్యులు" (19:9). మానసికంగాను ఉద్వేగంగాను "ఇదిగో పెండ్లి కుమారుడు, అతనిని ఎదుర్కొనుటకు రండి" అనే కేకకు మనం సిద్ధపడియున్నాం (మత్తయి 25:6; KJV) – క్రీస్తు మిరిమిట్లు గొలుపు వివాహపు దుస్తులలో ప్రత్యక్షమౌతారు. యేసు ప్రత్యక్షమౌతారు, కాని – ప్రకటనలో తరచుగా జరుగుతున్నట్టు – మనం ఎదురు చూచినట్టు కాదు. దృశ్యంలోనికి పొడుచుకొని వచ్చేది పెండ్లి కుమారుడు కాదు, కాని యుద్ధము జరిగించు రాజు:

> మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని. అప్పుడిదిగో, తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండియున్నవాడు నమ్మకమైనవాడును సత్యవంతుడును అను నామము గలవాడు. ఆయన నీతినిబట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు. ఆయన నేత్రములు అగ్నిజ్వాలవంటివి, ఆయన శిరస్సు మీద అనేక కిరీటములుండెను. వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు, అది ఆయనకేగాని మరి ఎవనికిని తెలియదు; రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొనియుండెను. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది. ... జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలుచున్నది. ఆయన యినుపదండముతో వారిని ఏలును; ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును. **"రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును"** అను నామము ఆయన వస్త్రములమీదను తొడమీదను వ్రాయబడియున్నది (19:11-16).

దర్శనమంతటివలన కలిగిన యింప్రెషన్ బహు ప్రాముఖ్యమని నేను జ్ఞాపకం చేసి కొంత కాలమయ్యింది. 11నుండి 21వ వచనంవరకు చదవడానికి కొంతసేపు తీసికో. ఈ వచనాలు చదివేటప్పుడు నీ మనస్సుకు ఏమి తట్టుతుంది? నీ జవాబు ఏమైయున్నా, అది ప్రత్యక్షంగానో, పరోక్షంగానో "విజయము" అనేది సూచించవచ్చు. ఈ లేఖనం విజయానికి సంబంధించింది: క్రీస్తుకును, క్రైస్తవ్యానికిని శత్రువులైనవారిపై – ప్రత్యేకించి వారి స్నేహితులతో చేర్చి (21 వ.) మృగముపైనను, అబద్ధ ప్రవక్తపైనను

(19, 20 వచనాలు) ఘన విజయం.

గొఱ్ఱెపిల్ల యొక్క శత్రువులు ఈ క్రమంలో పరిచయం చేయబడ్డారు: (1) ఘటసర్పము (12:3), (2) సముద్ర మృగము మరియు భూ మృగము (13:1, 11), మరియు (3) మహా బబులోను (14:8; 16:19; 17:1, 5). వారిని పంపివేసేది మరు క్రమంలో: (1) బబులోను 17, 18 అధ్యాయాలు, (2) 19వ అధ్యాయంలో రెండు మృగాలు, (3) చివరిగా 20వ అధ్యాయంలో ఘటసర్పం.[1] బబులోను నాశనాన్ని చూచిన తరువాత, మృగముల మరణం కొరకు మనం సిద్ధంగా ఉన్నాం. 12వ అధ్యాయపు భయంకరమైన మృగాలు జయింపబడనివిగా కన్పించాయి. మొదటి మృగము "నాశనమునకు పోతుందని" ముందుగా ప్రవచింపబడింది (17:8; 17:11ను కూడా చూడు), ఈ పాఠంలో ఆ ప్రవచనం నిజమని చూడబోతాం (19:20).

ఈ పాఠం కొరకు మన లేఖన భాగం 19:11–21. ఈ లేఖన భాగము యొక్క ఉద్దేశం ఆ రెండు మృగాలు పడద్రోయబడతాయని చిత్రించడం, అయితే వారి నాశనాన్ని తెచ్చేది ఎవరో: రాజులకు రాజు, ప్రభువులకు ప్రభువు అని ఆయనను నొక్కి చెప్పడం జరుగుతుంది. James Efird గుర్తించినట్టు, "తీర్పు ఎలా జరుగుతుందని కాదు గాని దానికి ఎవరు బాధ్యులు అని రచయిత వర్ణింప ప్రయత్నించాడు."[2]

## ఆయన అధికారము సంపూర్ణమైనది (19:11-16)

"మరియు పరలోకము తెరువబడియుండుట చూచితిని" అంటూ యోహాను ఆరంభించాడు (11ఎ వ.). దేవుడు ఆయన సింహాసనము మీద ఉన్నట్టు ముందుగా పరలోకంలోనికి ద్వారం తెరువబడింది (4:1, 2), అయితే ద్వారమంత సైజులోని దృశ్యం ఈ దర్శనానికి సరిపోదు. క్రీస్తు తన అధికారంలోను మహిమలోను అపొస్తలుడు చూడగలగడానికి యిప్పుడు పరలోకమంతా వెల్లడి చేయబడింది.

William Barclay యిలా రాశాడు, "ప్రకటనలోని బహు పులకరింపుతో కూడిన క్షణాలు యిక్కడున్నాయి, జయించు క్రీస్తు బయలువెడలడం."[3] G. R. Beasley-Murray యిలా అన్నాడు, "ఈ లేఖన భాగంలో ప్రభువు రాకడ యొక్క వర్ణన బహు శక్తివంత మైనదియు ప్రకటనలో బహుగా మనస్సున నాటుకొనునదైయుంది."[4]

పరలోకము తెరువబడినప్పుడు, ఇదిగో – యోహానుకు "తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండియున్నవాడు నమ్మకమైనవాడును సత్యవంతుడును" (11బి వ.). 6:2లోని[5] తెల్లని గుఱ్ఱముమీద కూర్చుండినవాని గుర్తింపులో వివాదం ఉండవచ్చును గాని, 19వ అధ్యాయంలోని తెల్లని గుఱ్ఱపు రౌతును గూర్చి వివాదమేమియూ లేదు. ఈయన యేసు అని సార్వత్రిక ఏకీభావముంది: ఆయనకు యేసువంటి రూపము (12, 15 వచనాలు), యేసు యొక్క బిరుదులు ఉన్నాయి (11, 13, 16 వచనాలు). (పేజీ 85 చూడు.)

ఈ భాగంలోని వర్ణన మాటలు గ్రంథంలో ముందుగా కన్పిస్తాయి. 6వ అధ్యాయం లోని రౌతువలె, యేసు తెల్లని గుఱ్ఱము మీద స్వారి చేశారు ఎందుకంటె "తెల్లని గుఱ్ఱము


విజేతకు సింబలైయుంది, ... విజయాన్ని కొనియాడే సమయంలో రోమా సైన్యాధిపతి తెల్లని గుఱ్ఱం మీద స్వారి చేస్తాడు."[6]

ముందుగా, యేసు, "నమ్మకమైన సత్యసాక్షియు" అని పిలువబడ్డారు (3:14).[7] ఇక్కడ ఆయన "నమ్మకమైనవాడును సత్యవంతుడును" అని పిలువబడ్డారు (11బి వ.). ఎందుకంటే ఆయన తన నమ్మదగినతనాన్ని, ఆధారపడదగిన స్థితిని ప్రదర్శిస్తున్నారు: నీతిమంతులకు బహుమతి నిచ్చి, దుష్టులకు తీర్పు తీర్చుతానని ఆయన వాగ్దానం చేశారు, దానిని నిలబెట్టడానికి ఆయన యిప్పుడు అరుదెంచుతున్నారు.

ఆయన ఏతెంచుటలో గల ఉద్దేశాన్ని మన లేఖనంలోని తరువాత ప్రతిపాదన నొక్కి చెప్పుతోంది: "ఆయన నీతిని బట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు" (11సి వ.). ఆయన మొదటిసారి రక్షకుడుగా ప్రత్యక్షమయ్యారు; రెండవసారి ఆయన తీర్పరిగా రానున్నారు. పరపక్ష ద్వేషంచే ప్రభావితం చేయబడే జనాభిప్రాయాల మీద మొగ్గు చూపే, కొన్నిసార్లు పేరాశచేత కొట్టబడే – భూ సంబంధమైన న్యాయాధిపతులకు భిన్నంగా – నీతిగల న్యాయమైన తీర్పులను యేసు ప్రసాదిస్తారు.

ఇక్కడ ఆగి తిరిగి దృష్టింపబడుతున్న ప్రశ్న ఏమో అడగాలి: కాలాంతమందు జరిగే రెండవ రాకడయా లేక మొదటి శతాబ్దపు క్రైస్తవులను శిక్షించడానికి ప్రభువు వచ్చేదా? (అంటే, రోమా సామ్రాజ్యాన్ని శిక్షింప వచ్చేదా). సందేశం ప్రకటన యొక్క అసలు పాఠకులకు ఉద్దేశింపబడింది అనడానికి సందేహం లేదు: (గనుక యిది తరువాత చెప్పిన దానికి చెందినదైయుంది). (1) గతంలో ప్రస్తావింపబడినట్టే, యోహాను కాలంలో, రెండు మృగాలు, రోమా సామ్రాజ్యము (లేక చక్రవర్తి) చక్రవర్తి ఆరాధనను అమలుపరచిన ఏజెన్సీస్. (2) అసలైన పాఠకులను వెంటాడుతున్న అక్కర రోమా పతనమే గాని దుష్టత్వాన్ని కడపటిసారిగా కూలద్రోయడం కాదు. (3) లేఖనం వర్తమాన కాలాన్ని ఉపయోగిస్తుంది ("judges" and "wages"), జరుగనుద్దేశింపబడిన కార్యం వెంటనే జరిగేదే గాని ఎప్పుడో భవిష్యత్తులో జరిగేది కాదని తెలుపుతుంది.

ఏదియెలాగున్నా, మరోసారి, వెనువెంటనున్న "పర్వత శిఖరము" చిట్ట చివరి "పర్వత శిఖరముతో"[8] మిశ్రమం చేయబడుతుంది.




క్రైస్తవ్యానికి ప్రత్యేకమైన శత్రువులు ప్రస్తుతం దృష్టిలో ఉండవచ్చు, కాని ప్రతి తరములోని పాఠకులకు మార్చబడని పాఠమేమంటే, శత్రువు ఎంత బలిష్ఠుడైనా, ఆయన శక్తికి విరోధంగా నిలువలేడు. కడకు, ఆయనను వ్యతిరేకించిన వారందరు కూలిపోతారు. ఒకవిధంగా చూస్తే, రెండవ రాకడపైనున్న 2 థెస్సలొనీకయులకు 1:7–9 వంటి గొప్ప లేఖన భాగాలతో 19:11–17 సమతుల్యమై ఉంటుంది.

ఇప్పుడు మనం లేఖన భాగం దగ్గరకు వద్దాం: 1:14లో వలె, ప్రభువైన యేసు కన్నులు "అగ్ని జ్వాలలవలె" ఉన్నట్టు వర్ణించబడ్డాయి (19:12ఎ).[9] ఆయన దృష్టికి మరుగైనదేదియు ఉండనేరదు. ఎట్టి లోపము లేకుండ నీతిగాను, న్యాయముగాను తీర్పు తీర్చాలంటే సర్వజ్ఞత అతని సరియై ఉంటుంది.

తరువాత వివరము క్రొత్తది: "ఆయన శిరస్సుమీద అనేక కిరీటములుండెను" (12బి వ.). గతంలో ప్రభువైన యేసు విజయ మకుటము (*stephanos*; 14:14) ధరించినవారైనట్టు చిత్రించబడ్డారు; అయితే మొదటిసారిగా ఆయన రాజ మకుటము *(diadema)* ధరించినవారైనట్టు చిత్రింపబడ్డారు. పైగా ఆయనకు ఒక్క *(diadema)* రాజ మకుటము కాదు, కాని "అనేకములు." ఒక్క దేశం[10] కంటె ఎక్కువైనవాటిని పాలించే ఏలికలు అనేక కిరీటములు ధరించుట సాధారణమే. ఘటసర్పమును క్రూర మృగము కూడ అనేక కిరీటాలు ధరించారు (12:3; 13:1), అయితే వారి ఏలుబడి సెకండ్ హేండ్, అల్పకాలముండేది. "క్రీస్తుకు మాత్రమే పరలోకమందును భూమిమీదను సర్వాధికారమియ్యబడింది" (మత్తయి 28:18).

11వ వచనం ప్రభువైన యేసును "నమ్మకమైనవాడును సత్యవంతుడునై" యున్నారు. 12వ వచనం ఆయన రెండవ బిరుదును యిస్తుంది: "వ్రాయబడిన యొక నామము ఆయనకు కలదు,[11] అది ఆయనకేగాని మరి ఎవనికిని తెలియదు" (12సి వ.).[12] ప్రాచీన ప్రపంచంలో, పేరు – ఆ వ్యక్తి యొక్క స్వభావమును తెలుపుతుంది – అతడు ఎవరు, అతడు ఏమైయున్నాడని పేరు చెప్తుతుంది. "ఆయన ఉనికి మరియు స్వభావము యొక్క చిట్ట చివరి మర్మమును" ఈ రహస్యమైన పేరును సూచించును అని J. W. Roberts అన్నాడు.[13] అతడు రైటు కావచ్చు. యేసును గూర్చి ఉన్న ప్రతిదీ, ప్రత్యేకించి మనం శరీరంలో ఉన్నంత కాలము, తెలిసికోలేము.

తరువాత, "రక్తములో ముంచబడిన[14] వస్త్రము ఆయన ధరించుకొనియుండెను" (13ఎ వ.) అని యేసుని గూర్చి చెప్పబడ్డాం. అది హతసాక్షుల రక్తమైయుండవచ్చు, వారికి ఆయన యిప్పుడు న్యాయ నిరూపణ చేస్తున్నారు (6:10; 16:6; 17:6; 18:24; 19:2). అది క్రీస్తువారి స్వరక్తాన్ని సూచించియుండవచ్చు, ఎందుకంటె విజయం దాని ద్వారా పొందేదే (1:5; 5:9; 7:14; 12:11).[15] ఈ రూప చిత్రము యెషయా 63నుండి తీసికొనబడినట్టుంది, అక్కడ దేవుడు తన శత్రువులమీద పగతీర్చుకొని తిరిగి వచ్చియున్నాడు. ప్రవక్త ప్రభువును యిలా ప్రశ్నించాడు: "నీ వస్త్రము ఎఱ్ఱగా ఉన్నదేమి? నీ బట్టలు ద్రాక్షగానుగను త్రొక్కుచుండువాని బట్టలవలె ఉన్నవేమి?" (యెషయా 63:2). జవాబు వచ్చింది,

> ఒంటరిగా ద్రాక్షగానుగను త్రొక్కితిని, జనములలో ఎవడును నాతో కూడ ఉండలేదు. కోపగించుకొని వారిని త్రొక్కితిని రౌద్రముచేత వారిని అణగద్రొక్కితిని వారి రక్తము నా వస్త్రములమీద చిందినది, నా బట్టలన్నియు డాగులే (3వ వ.).

యేసు వస్త్రముల మీద రక్తము ఆయన శత్రువులదైయున్నట్టు సూచించవచ్చు. ఆ తరువాత రెండు వచనాలవరకు ప్రకటన 19 ద్రాక్షగానుగను త్రొక్కే ప్రస్తావనయే చేయలేదు,

కాని వర్తమాన కాలం (కొనసాగిస్తున్న కార్యము) మొత్తంలో వాడబడింది: "ఆయన విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు" (11 వ.). "ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును" (త్రొక్కుట కొనసాగించుచున్నాడు (15డి వ.).[16] తెల్ల గుఱ్ఱం మీద ముందుకు పరుగు తీయించే అనుభవము లేని క్రొత్త సైనికుడు కాడు, కాని యుద్ధమందు ఆరితేరిన అనుభవశాలి, గత సంఘర్షణలకు, గత విజయాలకు రక్తంచేత ముంచబడిన తన వస్త్రమే సాక్ష్యమిస్తుంది.

తరువాత, "దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియుండెను" అని చదువుతాం (13బి వ.). "వాక్యము" అనేది *logos* అను గ్రీకు పదంనుండి తర్జుమా చేయబడింది. యేసు దేవుని వాక్యము యొక్క వ్యక్తీకరణయై ఉన్నారు; దేవుడు ఎవరు ఏమి అయ్యున్నారో దానికి ఆయన పరిపూర్ణమైన, సంపూర్ణమైన ప్రత్యక్షతయై ఉన్నారు (యోహాను 14:9). యోహాను రచనలలో ప్రభువైన యేసుకు "వాక్యము" అనేది బహు తరచుగా ఉపయోగింపబడిన పేరైయున్నది; వాస్తవానికి, ఆయనను సూచించడానికి ఈ పదం వాడిన ఒకే క్రొత్త నిబంధన రచయిత ఈ అపొస్తలుడే (యోహాను 1:1, 14; 1 యోహాను 1:1).[17]

యేసు సైన్యాన్ని నడిపిస్తున్నారంటూ 14వ వచనం ఈ దృశ్యాన్ని విస్తరింపజేస్తుంది: "పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱములెక్కి ఆయనను వెంబడించుచుండిరి." ఈ సైన్యము క్రీస్తు పెండ్లి కుమార్తెతో (సంఘం, క్రైస్తవులు) కూడినదైయున్నట్టు అనేకులు ఊహిస్తారు. ఎందుకంటె, కొన్ని వచనాలకు ముందు, "ధరించుకొనుటకు ప్రకాశములును నిర్మలములునైన సన్నపు నారబట్టలు ఆమెకియ్యబడెను" (8 వ.). ఈ వస్త్రాలు కూడ ప్రాథమికంగా అవే, కాని యిది సింహాసనానికి సంబంధించిన వస్త్రధారణ కావచ్చు (4:4 చూడు).[18] "పరలోక సైన్యములు ... తెల్లని నారబట్టలు ధరించుకున్నవారు" దేవదూతలైయుండవచ్చు. లేఖనములన్నిటి గుండా దేవదూతలు పరలోక "సేనలుగా" చిత్రింపబడ్డారు (సైన్యం; యెహోషువ 5:14, 15; 1 రాజులు 22:19; 1 దినవృత్తాంతములు 12:22; దానియేలు 7:10; మత్తయి 26:53 చూడు). తన పరిశుద్ధ దూతలతో ప్రభువైన యేసు వచ్చునట్టు మార్పు లేకుండ చిత్రింపబడ్డారు (మత్తయి 25:31; మార్కు 8:38; లూకా 9:26; 2 థెస్సలొనీకయులకు 1:7).

Albertus Pieters యిలా అన్నాడు, "పరలోక సంబంధమైన విశ్రాంతినిపొందిన తరువాత, క్రైస్తవులు తిరిగి దుష్టత్వం మీద యుద్ధానికి బయలుదేరడమనే ఆలోచన లేఖనాలకు పరాయిది."[19] Burton Coffman తన కామెంటులో ఒక తమాషా ముక్కను యిరికించాడు: "తోడేళ్లకు వ్యతిరేకంగా నడిపింపబడెడి నాశనం చేసే దండయాత్రలో తన గొర్రెలు ఆర్గనైజ్ చేయబడినట్టు ప్రభువు ఎన్నడు చిత్రించలేదు!"[20]

ఏదియెలాగున్నా, సేన పరిశుద్ధులతో గాని లేక దేవదూతలతో గాని కూర్చబడింది అనేది పెద్ద ప్రాముఖ్యమయ్యింది కాదు. లేఖనాల గుండా తిలకించు, సేన (సైన్యం) యేసును వెంబడించడం తప్ప మరేమియు చేసినట్టు చిత్రింపబడలేదు. Leon Morris యిలా అన్నాడు, "జనములను కొట్టునది వాక్యముతో గాని సైన్యములతో కాదు ... వాక్యమునకు వెనుక సీన్‌లో కన్పించడం తప్ప సేనలు మరి ఏ భాగాన్ని నిర్వహించదు.

వారు వెంట వచ్చే తగిన సేవకులే గాని ఆయన వారిమీద ఆధారపడరు."[21]

శత్రువులను ఓడించునది యేసేయని 15వ వచనం తేటపరచుతుంది: "జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలువెడలుచున్నది; ఆయన యినుపదండముతో వారిని ఏలును; ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును." ఆది భాషలో, చివరి రెండు సర్వనామాలు నొక్కి పలుకబడ్డాయి.[22] "ఆయన యినుపదండముతో వారిని ఏలును," "ఆయనే ... దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును."

15వ వచనంలోని సింబాలిజం ప్రకటన గ్రంథంలో ముందుగా ఉపయోగింప బడింది.[23] దుష్టులైనవారిని తీర్పు తీర్చుటకు, శిక్షించుటకు, లయపరచుటకు యేసు వస్తున్నారు అని నొక్కి చెప్పడానికి పరిశుద్ధాత్మ ఒక చిత్రంపైన మరి యొక చిత్రాన్ని పేర్చియుంచాడు. George Ladd యిలా రాశాడు,

> మిగిలిన క్రొత్త నిబంధనలో కన్పించే కృపయు కనికరమును గల క్రీస్తు అనే భావనతో క్రీస్తును గూర్చిన ఈ రూప చిత్రం అసంబద్ధంగా ఉన్నట్టు కొందరు వ్యాఖ్యానకర్తలు భావిస్తారు. ఇది నిజం కాదు. క్రొత్త నిబంధనలో ప్రతి చోట తీర్పు ద్వారా విజయమనే ప్రథమ సూత్రం క్రీస్తువారి పని మొత్తంలో తప్పించుకొనజాలని దృశ్యమైయుంది. (మత్తయి 13:41–42; 25:41; రోమా 2:5; 2 థెస్స. 1:7; 2:8.)[24]

16వ వచనం దృశ్యాన్ని శిఖరాగ్రానికి కొనిపోతుంది: " **'రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును'** అను నామము ఆయన వస్త్రముమీదను తొడమీదను వ్రాయబడి యున్నది." మోషే ఇశ్రాయేలీయులకు యిలాగు తెలిపాడు: "నీ దేవుడైన యెహోవా పరమదేవుడును పరమప్రభువునైయున్నాడు" (నీ దేవుడైన యెహోవా దేవతలకు దేవుడును ప్రభువులకు ప్రభువునైయున్నాడు) (ద్వితీయోపదేశకాండము 10:17). దానియేలు యొక్క దేవుడు "దేవతలకు దేవుడును రాజులకు ప్రభువునై" ఉన్నట్టు నెబుకద్నెజరు గుర్తించాడు (దానియేలు 2:47). దేవుడు "రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై యున్నాడు" అని పౌలు సూచించాడు (1 తిమోతి 6:15). ప్రకటనలో దైవికమైన ఈ బిరుదు ప్రభువైన యేసుకు వర్తింపజేయబడింది.[25] 17వ అధ్యాయంలో ముందుగా ఇది చదివాం, "వీరు గొఱ్ఱెపిల్లతో యుద్ధము చేతురు గాని, గొఱ్ఱెపిల్ల ప్రభువులకు ప్రభువును రాజులకు రాజునైయున్నందునను, ... ఆయన ఆ రాజులను జయించును" (17:14). ఇప్పుడు, దర్శనంలో, ఈ పవిత్రమైన బిరుదు "ఆయన వస్త్రముమీదను తొడమీదను" వ్రాయబడి యున్నది. యేసే **"రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నాడు."**

ఆ పేరు ప్రతి ఒక్కరికి కన్పించే, గుర్తింపబడే చోటులో ఉంది.[26] మనుష్యుల క్లెయిమ్స్‌ను తప్పుగా రూపిస్తుంది: చక్రవర్తి "రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువు" అని పిలువబడవచ్చు గాని అతడు నిజంగా కాడు. ఆ పేరు ప్రభువైన యేసు యొక్క ప్రధానత్వమును దృఢపరచుతుంది: ఆయన మాత్రమే రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునైయున్నాడు. దేవతలనబడినవారును ప్రభువులనబడినవారును అనేకులున్నారు (1 కొరింథీయులకు 8:5), కాని అందరికి పైనున్న ప్రభువు ఒక్కడే (ఎఫెసీయులకు 4:5). అనేకమంది ఏలికలున్నారు, కాని అందరిపైన రాజు ఒక్కడే!

## ఆయన విజయం నిశ్చయం (19:17, 18)[27]

17వ వచనంలో తాత్కాలికంగా, ప్రభువైన యేసు "సూర్యబింబమందు నిలిచియున్న దూత[28] వైపుకు" దృష్టి మల్చబడింది (17ఎ వ.). అతడు కన్పించే చోటులో నిలిచి యున్నాడు.[29] "అతడు గొప్ప స్వరముతో ఆర్భటించి ఆకాశమందు ఎగురుచున్న సమస్త పక్షులను పిలిచాడు" (17బి వ.). "ఆకాశ మధ్యమున ఎగురు" పక్షులలో అనేకములు మాంసాహారులు, పెద్దవి, బలమైన రెక్కలు గల పక్షులు. ఆహారం కొరకు వెదకుతూ భూ ముఖము పెట్టి ఆకాశంలో చుట్టు తిరుగుతుంటాయి.

ఈ మాంసం తినేవాటికి దూత వద్ద మంచి సమాచారముంది: విస్తారమైన క్రొత్తదైన ఆహారము సరఫరా సమీపంగా ఉంది. అతడిలా కేక వేశాడు,

> రండి, రాజుల మాంసమును సహస్రాధిపతుల మాంసమును బలిష్ఠుల మాంసమును[30] గుఱ్ఱముల మాంసమును[31] వాటిమీద కూర్చుండువారి మాంసమును, స్వతంత్రులదేమి దాసులదేమి కొద్దివారిదేమి గొప్పవారిదేమి, అందరియొక్క మాంసమును[32] తినుటకై దేవుని గొప్ప విందుకు కూడిరండని ఆకాశమధ్యమందు ఎగురుచున్న సమస్త పక్షులను పిలిచెను (17సి, 18 వచనాలు).

ఎదురు చూడబడిన దర్శనము బహు ఘోరమైనది: రక్త శిక్తమైన రణ భూమి కూలిపోయిన విరిగిపోయిన మానవ దేహాలతో కుప్పలు పడినట్టుగా ఉంది, ఆకాశ పక్షులు వాటి చర్మాన్ని చీల్చుకొని తింటున్నాయి. ప్రభువైన యేసు మాటలు మనం జ్ఞాపకం చేయబద్దాం: "పీనుగు ఎక్కడ ఉన్నదో అక్కడ గద్దలు పోగవును" (మత్తయి 24:28). "గోగు, మాగోగుకు" వ్యతిరేకంగా పలుకబడిన యెహెజ్కేలు యొక్క దేవోక్తి కూడ మనం జ్ఞాపకం చేయబద్దాం (యెహెజ్కేలు 38:2). ప్రవక్త ఈలాగున ఆజ్ఞాపించ బద్దాడు,

> "సకలజాతుల పక్షులకును భూమృగముల కన్నిటికిని యీ సమాచారము తెలియజేయుము–నేను మీ కొరకు వధించు బలికి నలుదిక్కులనుండి కూడి రండి; ఇశ్రాయేలీయుల పర్వతములమీద నొక గొప్ప బలి జరుగును, మీరు మాంసము తిందురు రక్తము త్రాగుదురు; బలాఢ్యుల మాంసము తిందురు, భూ పతుల రక్తమును … త్రాగుదురు. నేనేర్పరచిన పంక్తిని కూర్చుండి గుఱ్ఱములను రౌతులను బలాఢ్యులను ఆయుధస్థులను మీరు కడుపార భక్షింతురు, ఇదే ప్రభువగు యెహోవా వాక్కు" (యెహెజ్కేలు 39:17–20).

ప్రకటన 19:17, 18 యొక్క బహు వింతైన విందును "దేవుని గొప్ప విందు" అని పిలిచారు. ఎందుకంటె అది దేవునిచేత ఏర్పాటు చేయబడింది. ఈ "భోజనంలో" వెవ్వేరైన పదార్థాలున్నాయి: రాజులు యింకా యితర బలిష్టులున్నారు, సైన్యాధిపతులున్నారు,[33] వారి సైనికులున్నారు, దేవునికి విరోధంగా తిరుగుబాటు చేసిన యితరులున్నారు, "స్వతంత్రులున్నారు, బానిసలున్నారు, కొద్దివారున్నారు, గొప్పవారున్నారు." రాజులకు కావలసినంత అధికారం లేదు, బలిష్ఠులకు కావలసినంత పలుకుబడి, లేదా శిక్షనుండి తప్పించుకొనడానికి సైన్యాధిపతులకు కావలసినంత మంది సైనికులు లేరు.

ఆలోచన చేస్తే, విందు ఎదురు చూచినంత వెరైటీ, మొదట్లో కన్పించనంత గొప్పగా

లేదు. Fort Worth, Texasలోని ఒక ఫాస్ట్ ఫుడ్ రెస్టారెంటులో విస్తారమైన మెనూ యిస్తానన్నట్టు చెప్పుకొంది. కాని (నేను చెప్పగలిగినంతమట్టుకు) నాలుగో అయిదో మిశ్రిత పదార్థాలు అవే యిటు అటు కలిపివేసినా. 19:17, 18లో ఓడింపబడినవారు, రాజులు, సైన్యాధిపతులు, బలిష్ఠులు, గొప్పవారే అయ్యుండవచ్చు గాని శుద్ధీకరణ చేయు పక్షులకు అందులో ధనము, ఘనత, అధికారములనే వ్యత్యాసం తెలియదు. సైన్యంలో అతడు కెప్టెన్ కావచ్చు, సామాన్యుడు కావచ్చు, గొప్ప వేగంతో స్వారి చేయగల సైన్యాధిపతి కావచ్చు, లేదా అతని సైనికులలో ఒకడే కావచ్చు, అంతా మానవ శరీరం (మాంసం) ఒకే రకమైన రుచి విందు నారగించు పక్షులకు[34] ఆ విధంగా గర్విష్ఠులును తమకు తామే చాలినవారనుకునేవారు అణచబడతారు (సామెతలు 16:18).[35]

"గొఱ్ఱెపిల్ల వివాహ విందుకును" (9 వ.), "దేవుని గొప్ప విందుకును" తారతమ్యం ఉద్దేశింపబడినట్టుంది.

> ఒకే కిత్తనార గుడ్డపై రెండు భోజనాలున్నట్టు పెయింటు చేయబడ్డాయి అవి దృశ్యాన్ని పందొమ్మిదవ అధ్యాయంలో తీవ్రంగా వ్యత్యాసమైనవి చిత్రించబడ్డాయి. ... మొదటిది పరలోకపు వెలుగులో జలకాలాడుతుంది. ... మరొకటి చీకటిలో మబ్బు కమ్మింది. ఒకదాని యొద్ద అతిథులు ... తెల్లని వస్త్రములు ధరించుకొనిన మహా సమూహమైయుండగా, రెండవదాని వద్ద అతిథులు శుద్ధి చేసే పక్షులు మాంసాహారులైన మృగాలు. ఒకదానియొద్ద పరలోకపు గాయక సమూహము హల్లెలూయా పాటలు పాడుతారు. మరోదాని వద్ద అసలు ఏ సంగీతం లేదు.[36]

"ఇది విసుగు పుట్టించునదని" ఎవరైనా అభ్యంతరం చేయవచ్చు. అవును – యిది నరకమంత విసుగు పుట్టించునది కాదు. భయము పుట్టించు చిత్రాన్ని పరిశుద్ధాత్మ గీస్తున్నాడు కాని "యెహోవాయందు భయభక్తులు కలిగియుండుటయే జ్ఞానమునకు మూలము" (సామెతలు 9:10) అని గుర్తుంచుకో. నీవు కోరుకునే అవకాశముంది: నీవు యేసును వెంబడించి, గొఱ్ఱెపిల్ల యొక్క పెండ్లి విందునకు ఆహ్వానించబడవచ్చు, లేదా ప్రభువును నీకు వ్యతిరేకించి దేవుని గొప్ప విందులో నీవు భాగమైయుండవచ్చు.

రాబోయే "యుద్ధము" యొక్క ఫలితము ఎన్నటికిని సందేహంగా ఉండదు అనే వాస్తవానికి ప్రత్యేకమైన శ్రద్ధను పెట్టు. శత్రువును యుద్ధంలోనికి దించకముందే వాని కళేబరాలను తినడానికి పక్షులు ఆహ్వానించబడ్డాయి. ప్రభువైన యేసు యొక్క విజయం నిశ్చయం.

## ఆయన శత్రువులు (శిక్షకు) విధింపబడ్డారు (19:19-21)

చివరికి, మన లేఖన భాగం యొక్క ప్రాథమిక ఉద్దేశానికి వచ్చాం: ప్రభువు యొక్క యిద్దరు శత్రువుల పతనం చిత్రింపబడింది. యోహాను యిలా రాశాడు, "మరియు ఆ గుఱ్ఱము మీద కూర్చున్నవానితోను ఆయన సేనతోను యుద్ధము చేయుటకై ఆ క్రూర మృగమును భూ రాజులును వారి సేనలును కూడియుండగా చూచితిని" (19 వ.). "ఆ మృగము" 13:1, 2లో పరిచయం చేయబడిన భయంకరమైన సముద్ర మృగము.

(13:4, 7, 8లను కూడా చూడు.) అటు ఆ మృగమును వాని జత పనివాడును (భూ మృగము, "అబద్ధ ప్రవక్త"[37] అని కూడ తెలియబడినవాడు [16:13]) నాశనం చేయబడతారు (19:20); 19వ వచనంలో క్రూర మృగం మాత్రమే ప్రస్తావించబడింది, ఎందుకంటే వాడు నాయకుడు. వానికొరకు అనుచరులను పోగుచేయడమే అబద్ధ ప్రవక్త యొక్క కార్యమైయున్నది (13:12).

గ్రీకు అక్షరార్థంగా చెప్పేదేమంటే, "గుఱ్ఱము మీద కూర్చున్నవానితో యుద్ధము చేయుటకు మృగమును వాని సేనలును కూడియుండగా" గత పాఠంలో సూచించినట్టు, జన వాక్యం ప్రకారం యిది "ఆర్మగెద్దోను యుద్ధం," ఈ సంఘర్షణ వచ్చే అధ్యాయంలో ప్రస్తావించబడుతుంది (20:8).[38] 16:13–21లో ప్రస్తావించబడిన యుద్ధము, యిది ఒకటే. అదే యుద్ధ దృశ్యాన్ని గీయుమని నేను Brian Wattsను అడిగాను; ఈ అధ్యాయంలోనుండి కొన్ని వివరాలను అందులో చేర్చాడు: తెల్లని గుఱ్ఱము మీద కూర్చుండినవాడు, (యిద్దరు) రెండు మృగాలు, నాయకులు గాను పక్షులు వాటి విందు కొరకును వేచియున్నాయి. (పేజీ 86 చూడు.)

మరోసారి దీన్ని గమనించు, "మహా సంగ్రామము జరగడానికి రంగం సిద్ధమైనట్టు గోచరించింది. ... *అయితే యుద్ధము లేదు.*"[39] "ఏ యుద్ధము యొక్క వర్ణన కూడా లేదు ... రాజైయున్న యేసు ఆయన నోటనుండి వచ్చు ఖడ్గమువలననే గాని సైనిక శక్తి ద్వారా జయించుట లేదు పాడు చేయగల ఆయన ఆజ్ఞయే చాలునదైయుంది"[40] అని Donald Guthrie సూచించాడు. Burton Coffman యిలా రాశాడు,

> ఇక్కడ ఏ రకమైన "యుద్ధము" జరుగలేదు. సాధారణంగా భావించబడెడు ఆర్మగెద్దోను యుద్ధమనబడేది, మనిషి యొక్క ఊహయే గాని మరేమీ కాదు. అటు దూతలదే గాని మరేదే గాని క్రీస్తుకు సైన్యాలు అవసరముండవు. ఆ సమయం వచ్చినప్పుడు, సూర్యులను విశాలములోనికి విసరిన ఆయన మాటయే తన చిత్తాన్ని జరిగించుకొంటుంది.[41]

దుర్భలులపై బలము చూపి భయపెట్టి బాధించు అనేకులవలె, తనకంటె భౌతికంగా బలహీనులైనవారిని క్రూరమైన మాటలతో, చూపులతో భయపెట్టినప్పుడు (13:7, 15), మృగము బలీయమైనదిగా కన్పించింది గాని హెచ్చు స్థితిగల శక్తిని ఎదుర్కొన్నప్పుడు నలిపివేయబడింది. గొఱ్ఱెపిల్ల శక్తికి వ్యతిరేకంగా తన అహంకారపు దేవదూషణకరమైన పలుకులు (13:5, 6) వట్టివిగా ఉండిపోయాయ్.

> అప్పుడా మృగమును, దానియెదుట సూచక క్రియలు చేసి దాని ముద్ర వేయించు కొనినవారిని ఆ మృగపు ప్రతిమకు[42] నమస్కరించినవారిని మోసపరచిన ఆ అబద్ధ ప్రవక్తయు, పట్టబడి వారిద్దరు గంధకముతో మండు అగ్నిగుండములో ప్రాణముతోనే[43] వేయబడిరి (20 వ.). (పేజీ 87 చూడు.)

ఆ అగ్నిగుండములో, "ఆ క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు ఉన్నారు; వారు యుగ యుగములు రాత్రింబగళ్లు బాధింపబడుదురు" (20:10).

"గంధకముతో మండు అగ్నిగుండమునకు" యిది మొదటి ప్రస్తావన, అయితే

యిది కడపటిది కాదు (20:10, 14, 15; 21:8).[44] ప్రకటన "నరకము" (Gk.: *gehenna*)[45] అనే పదాన్ని ఉపయోగించదు, కాని దుష్టుల యొక్క చివరి నివాసము పరిశుద్ధాత్మ మనస్సులో ఉన్నట్టు విదితమైయుంది. "నిత్యాగ్ని" "అపవాదికిని వాని దూతలకును" సిద్ధపరచబడింది (మత్తయి 25:41), సాతానును అనుసరించడంలో నిలకడగా ఉండేవారు అక్కడికే వెళ్లతారు.

రచించేటప్పుడు, రోమా సామ్రాజ్యము, దాని ఏజెన్సీలు, మరియు దాని స్నేహితులు అనేవారు చివరికి కూలిపోతారనేది ముందుగా చెప్పడానికి యిక్కడ సింబాలిజం వాడబడింది. "దేవునికిని ఆయన రాజ్యమునకును విరోధంగా పోరాడడానికి ఏ శక్తి లేచినా, ఆ శక్తుల గమ్యమంతయు అలంకార రూపంలో చిత్రింపబడిందని తప్పక అందరు అంగీకరిస్తారు."[46] "దుష్టులును దేవుని మరచు జనులందరును పాతాళమునకు దిగి పోవుదురు" (కీర్తన 9:17; KJV).

ఈ లేఖన భాగంలో కొట్ట వచ్చినట్టు కన్పించే విషయం ఆ యిద్దరు శత్రువులు తటాలున పంపివేయబడడం. ఇది క్లుప్త సమాచారంలో కన్పిస్తుంది: "క్రూరమృగమును అబద్ధ ప్రవక్తయు పట్టబడి ... గంధకముల అగ్నిలో ప్రాణంతోనే ఎలా పడవేయబడ్డారో చెప్పడానికి ఒక వచనం సరిపోతుంది."[47] మహా బబులోను యొక్క పతనాన్ని మనం యింతకు ముందే చూచాం (17, 18 అధ్యాయాలు). శిరస్సు (రోమా పట్టణం) లయపరచబడినప్పుడు, శరీరం (రోమా సామ్రాజ్యం) ఎక్కువసేపు బ్రదికియుండనేరదు. ప్రభువుకు సరిపోల్చినప్పుడు, మహా కఠోరమైన విరోధి నిస్సహాయుడైన శిశువువలె అయినట్టు సునాయాసంగా వచ్చిన విజయం గుర్తు చేస్తుంది. ఆ రెండు మృగములకు వారి "అల్ప దినం" యివ్వబడింది, కాని వాటికి తగిన స్థలాల్లో అవి పెట్టబడినట్టు మనం చూస్తాం.[48]

మన లేఖన భాగంలోని చివరి వచనం రెండు ఉద్దేశాలను సఫలం చేస్తుంది: క్రూర మృగము అబద్ధ ప్రవక్తలచే మోసగించబడినవారి గతి ఏమౌతుందో అది తెలియజేస్తుంది. మరియు పక్షులకు దేవదూత చేసిన వాగ్దానాన్ని అది నెరవేర్చుతుంది: "కడమవారు గుఱ్ఱముమీద కూర్చున్న వాని నోటనుండి వచ్చిన ఖడ్గముచేత వధింపబడిరి; వారి మాంసమును పక్షులన్నియు కడుపార తినెను" (21 వ.).[49] Warren Wiersbe చెప్పినట్టు, "ప్రభువు యొక్క శత్రువులు యుద్ధంగా ఆర్మగెద్దోను మీద దృష్టి నిలుపవచ్చు, కాని దేవునికైతే, ఆకాశ పక్షులకు అది భోజనం మాత్రమే."[50] దేవునికి విరోధంగా తిరుగుబాటు చేయుటలోని బుద్ధిహీనతయు, వ్యర్థతయునైయుంది.[51]

## ముగింపు

19:11-21లోని రూప చిత్రం అక్షరార్థమయ్యింది కాదని గ్రహించడానికి మనం ప్రకటనను చాలినంత దీర్ఘంగా చదువుతున్నాం: తెల్ల గుఱ్ఱములనెక్కి స్వారి చేసిన ప్రభువు సైన్యానికి పరలోకంలో గుఱ్ఱపు సాలలు లేవు. సరిగదా, దుష్టులను చీల్చుకు తినడానికి ఆకలిగొనియున్న పక్షులు దేవునికిని లేవు. ప్రభువైన యేసు శత్రువులపై ఆయన విజయానికి

ఈ లేఖన భాగం సింబాలిక్‌గా ఉంది. ఏదియెలాగున్నా, ఈ లేఖనం అక్షరార్థంగా తీసికొనకూడదని అన్నంత మాత్రాన దీన్ని సీరియస్‌గా తీసికొనవద్దని దాని అర్థం కాదు. మనం క్రూరమృగాన్నైనా వెంబడించవచ్చు లేదా రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువును అయ్యున్న ఆయనను వెంబడించవచ్చు – ఇది బహు తీవ్రమైన విషయం.

"మనుష్యులచే తృణీకరింపబడి విసర్జింపబడినవాడు" అనే పేరుతో ముండ్ల కిరీటము ధరింపజేయబడిన యేసు పటం Goetzeచే గీయబడింది రద్దీగా ఉండే రహదారి మధ్యనుంది:

> జీవితంలో ప్రతి వర్ణనకు స్థలానికి సంబంధించిన జనులచే ఆయన చుట్టబడియున్నారు: పనివాడు తాను పొడుచు సూదితో (గడ్డపారతో); గుఱ్ఱపు రౌతు కళ్లెముతో, తల్లి తన బిడ్డతో, వార్తబాలుడు తన వేదనయంతటితో అరుస్తున్నాడు. ఆ చిత్ర లేఖనంవైపు మరోసారి చూడు, సమస్త నేత్రాలు క్రీస్తునుండి మరల్చబడ్డాయి. ఆయనకు ఎవడును శ్రద్ధ చూపలేదు. లోకపు తీరుకు అది నిజమైన రిప్రెసెంటేషన్ అయ్యింది.[52]

యేసు నేడు నిరాకరింపబడవచ్చు (యోహాను 12:48), కాని ఆయన నిరంతరం నిరాకరింపబడరు. వైభవముగల రాజులకు రాజును ప్రభువులకు ప్రభువునై ఏదో యొక రోజు ఆయన వస్తాడు, నేడు ఆయనను నిరాకరించినవారు ఆ రోజున ఆయనచే నిరాకరింపబడతారు. ఆయనను నేడు అంగీకరించినవారు నాడు ఆయనచే అంగీకరింపబడతారు. ఇంతకంటె సీరియస్ అయ్యింది మరేదీ లేదు.[53]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

లేఖనాల్లో ఈ భాగాన్ని ఒకడు "షోడౌన్ ఫర్ ఎ షోఆఫ్" అని పిలిచాడు. "నాశనం చేసినవాని నాశనం" అని G. B. Caird దీనికి పేరు పెట్టాడు.

19:11–21కి మరో విధానముంది: (1) రాజు యొక్క బిరుదులు, (2) రాజు యొక్క పని, (3) రాజు యొక్క విజయం.[54] ఇంకను మరొకటి ఏమంటే (1) మహా నాయకుడు, (2) గొప్ప భోజనం, (3) గొప్ప విజయం.[55]

"రెండు భోజనాల" మధ్య వ్యత్యాసం మీదనే పూర్తి పాఠాన్ని నిర్మించవచ్చు. ఈ లేఖనంలో కన్పించే క్రీస్తువారి నాలుగు పేర్లు/బిరుదుల మీద కూడ నీవు ప్రసంగించవచ్చు.

సూచనలు

[1]ఆయా సమయాల్లో వారు ఓడింపబడ్డారని దీని అర్థం కావలసిన అవసరం లేదు. శిఖరాగ్రానికి కొనిపోడానికి యిది అపొకలిప్టిక్ పన్నుగడయైయుంది. దీని శిఖరాగ్రం 20వ అధ్యాయంలో ఘటసర్పం యొక్క చివరి ఓటమియే. [2]James M. Efird, *Revelation for Today* (Nashville: Abingdon Press, 1989), 109. [3]William Barclay, *The Revelation of John*, vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 177. [4]G. R. Beasley-Murray, *The Book of Revelation*, The New

Century Bible Commentary Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1974), 277. [5]6వ అధ్యాయంలో తెల్లని గుఱ్ఱము మీదనున్న రౌతు క్రీస్తా లేక ఒక రూపంలో ఉన్న ఏకాధిపత్యమా అనే విషయంలో వ్యాఖ్యానకర్తలు సమానంగా విభజింపబడ్డారు. “ఉరుముతున్న డెక్కల ధ్వనులు” అనే పాఠం, ప్రకటన, పుస్తకం 2లో ఈ రౌతుపై చర్చను చూడు. 19:11–21 సందేశానికి సంబంధించి Edward Myers చెప్పినట్టు, “ఇక్కడ రౌతుకును 6వ అధ్యాయంలోని రౌతుకును పోలికలున్నాయా లేదా అనేది అనవసరం” (*After These Things I Saw: A Study of Revelation* [Joplin, Mo.: College Press Publishing Co., 1997], 309). [6]Barclay, 178. ప్రభువు సైన్యం కూడ తెల్ల గుర్రాల మీదనే బయలుదేరారు (14 వ.) – అలాగే విజయాన్ని సూచిస్తుంది. [7]1:5లో ఆయన “నమ్మకమైన సాక్షి” అని పిలువబడ్డారు. “నాథా! ఎందాక?” అని ప్రకటన 1వ పుస్తకం నోట్సు 1:5 చూడు. “దాన్ని ఆలాగున చేసికొన్న సంఘం, 1” మరియు “దాన్ని ఆలాగున చేసికొన్న సంఘం, 2” అని ప్రకటన పుస్తకం 2లో 3:14పై నోట్సు చూడు. [8]పర్వత శిఖరంపై ఉన్న వివరాలకు ప్రకటన 1వ పుస్తకంలో కన్పించే “మనం జయించాం, దేవునికి స్తోత్రం!” అనే పాఠాన్ని చూడు. [9]అదే పదం 2:18లో ఉంది. “మనుష్య కుమారుని పోలిన ఒకడు” 1:14పై నోట్సు చూడు. “యెజెబెలు సభ్యురాలుగానున్న సంఘం” అనే పాఠంలో 2:18లోని నోట్సు చూడు. రెండును ప్రకటన పుస్తకం 1లో కన్పిస్తాయి. [10]మ్యూజియంస్‌లో, పలు కిరీటాలు ఒకదానిలో ఒకటి పెట్టియున్నట్టు, అది ఒక్క కిరీటముగానేయున్నట్టు నేను చూచాను. క్రీస్తు అనేక కిరీటములు కలిగియున్నట్టు నొక్కి చెప్పడానికి యేసు శిరస్సుచుట్టు Brian Watts అనే చిత్ర లేఖకుని బొమ్మ గీయమన్నాను.

[11]“Upon Him” అనేది తర్జుమాదారులచే చేర్చబడింది (KJV చూడు); ఈ పేరు ఎక్కడ వ్రాయబడిందో మనకు చెప్పబడలేదు. [12]ఆ పేరు ఏమో ఊహించడానికి వ్యాఖ్యానకర్తలు పేజీలు వ్యర్థం చేశారు. “ఎవరికిని తెలియదు” అని లేఖనం అన్నది ఆయనకు తప్ప. [13]J. W. Roberts, *The Revelation to John (The Apocalypse)*, The Living Word Commentary Series (Austin, Tex.: Sweet Publishing Co., 1974), 164. [14]కొందరు తర్జుమాలలో “sprinkled” అని ఉంది. చేతిప్రతులు రుజువు అనిశ్చయంగా ఉంది. [15]అది ఎవరి రక్తము అనేదానికి లేఖన భాగం యొక్క ప్రాథమిక సందేశానికి సంబంధం లేదు. గనుక అది యేసు రక్తమని గుర్తించితే నాకు ఏలాటి ఆక్షేపణ లేదు. పాత నిబంధన పూర్వ గాథ, మరియు సందర్భము ఆయన శత్రువుల రక్తము అంటే తగియుంటుంది. [16]చివరివరకు ప్రస్తావింపబడని కొన్ని వివరాలు ఉంటే, ఎదురు చూడడం అపోకలిప్టిక్ సాహిత్యానికి సాధారణం కాకుండపోలేదు. [17]అపొస్తలుడైన యోహానే ప్రకటన వ్రాసిన యోహానని యిది యొక సూచన. [18]“పరిశుద్ధ దూతలు” (మార్కు 8:38) తెల్లని ప్రకాశమానమైన వస్త్రములు ధరించుకొన్నట్టు చిత్రింపబడ్డారు. యేసు సమాధి యొద్ద ఉన్న యిద్దరు దూతలు “ప్రకాశమానమైన వస్త్రాలు” ధరించుకొన్నారు (లూకా 24:4). [19]Albertus Pieters, *Studies in the Revelation of St. John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 204. [20]Burton Coffman, *Commentary on Revelation* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1979), 451.

[21]Leon Morris, *Revelation*, rev. ed., The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 225. [22]ఆది భాషలో వ్యాకరణయుక్తంగా ఉంటుంది: *(patei)* “treads” (“త్రొక్కుట”) అనేది అక్షరార్థంగా “he treads” (“అతడు త్రొక్కును”). గ్రీకు సర్వనామం క్రియా వాచకానికి ముందు చేర్చితే, అది సర్వనామము మీద ఎంఫెసిస్ ఉంటుంది. ఈ సందర్భంలో, గ్రీకులో *autos* (అతడే అనేదాని రూపం) *patei;* ఈ విధంగా “ఆయన త్రొక్కును” అని ఈ ప్రయోగం సూచిస్తుంది. [23]ఆయన నోటనుండి వచ్చు ఖడ్గము “మనుష్య కుమారుని పోలిన ఒకడు”లో 1:16 మీద నోట్సు చూడు. ప్రకటన పుస్తకం 1లో “గుండె జబ్బుతోనున్న సంఘం” 2:12 మీద నోట్సును మరియు “యెజెబెలు సభ్యురాలుగానున్న సంఘం,” మరియు 12:5పై “నీ శత్రువుని ఎరుగు” ప్రకటన, పుస్తకం 3లోను, ద్రాక్షల గానుగకు సంబంధించి 14:19, 20 మీద ప్రకటన పుస్తకం 4లో కన్పించే “కోత కాలము” అనే పాఠంలో చూడు. [24]George Eldon Ladd, *A Commentary on the Revelation of John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 252. [25]ఈ పదజాలము సాధారణంగా దేవునికి వర్తిస్తుంది, అది ప్రభువైన యేసుకు వర్తింపజేయబడింది, గనుక క్రీస్తు దైవమై ఉన్నాడు. [26]గుఱ్ఱపు స్వారి చేసే రౌతుకు తొడ భాగము బహు ప్రధానమయ్యింది. “వస్త్రము మీదను తొడమీదను వ్రాయబడియున్నది” అని గ్రీకులో ఉన్నట్టు కొందరు సూచిస్తారు. (ఈ విధంగా Brian Watts డ్రాయింగులో తొడ మీద ఉన్న వస్త్రం మీదను, చొక్కాయి అంచునను కన్పిస్తుంది.) ఇంకను వస్త్రాల యితర స్థలాలలో ఒక చోట తొడ ప్రాంతాలలో ఉన్న ఆయుధాల

మీద: ఆయన దట్టీమీద, ఆయన కత్తి పిడిమీద, లేక మరో చోట నొక్కి పలికింది ప్రత్యేకమైన స్థలం అని కాదు, కాని ఆ నామం ప్రాముఖ్యమయింది తేలికగా కన్పించేలా ఉంది అనేది. [27]రెండు మూడు మెయిన్ పాయింట్స్ ఈ పాఠంలోనివి సేకరించబడింది. Michael Wilcock, *I Saw Heaven Opened: The Message of Revelation*, The Bible Speaks Today Series (Downers Grove, Ill.: Intervarsity Press, 1975), 184-85. [28]అక్షరార్థంగా గ్రీకులో "ఒక దూత" అని ఉంది. [29]సూర్యుని సింబాలిజం మహిమను సూచించవచ్చు, మరియు/లేదా దూత సందేశం యొక్క ప్రాధాన్యతను సూచించవచ్చు (ప్రకటన 1:12; 10:1; 2:1), లేక అతడు వెలుగు (ప్రకాశం)నకు మూలమైన చోటునుండి వచ్చాడనేది వాస్తవమైయుండవచ్చు. (1 తిమోతి 6:16; 1 పేతురు 2:9; 1 యోహాను 1:5. ప్రకటన పుస్తకం 2లో కన్పించే "తుఫాను నడుమ నిశ్చలత" అనే పాఠంలో, ప్రకటన 7:2 మీద కామెంట్స్ కూడ చూడు.) [30]ఆది భాషలో ఈ వచనమంతటను, "మాంసము" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం ముందు డెఫినిట్ ఆర్టికల్ ("the") కన్పించదు. పైగా, "మాంసము" అని తర్జుమా చేయబడిన గ్రీకు అక్షరార్థంగా బహు వచనం ("మాంసములు")లో ఉంది. ఈ మాటను "దేహములు" లేక "శవములు" అని తర్జుమా చేయవచ్చు.

[31]"గుర్రముల మాంసము" చేర్చబడడం అసహజం, కాని చిత్రాన్ని పూరించడం కన్న మిన్నయైన ప్రాముఖ్యత ఏదీ లేకపోవచ్చు. [32]"మనుష్యులందరు" అనేది సందర్భాన్ని బట్టి అర్హత పొందాలి: మృగముతో సంబంధం కలుపుకున్న "మనుష్యులందరు." క్రైస్తవులు మినహాయింపబడ్డారనేది విదితం. [33]"సైన్యాధిపతులు" ("కెప్టెన్స్"; KJV) అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం సహస్రాధిపతులను సూచిస్తుంది. [34]ఇది, దీనికి ముందు ప్రతిపాదనలు సేకరించబడిన మూలము James D. Strauss, *The Seer, the Saviour, and the Saved*, rev. ed., Bible Study Textbook Series (Joplin, Mo.: College Press, 1979), 260. [35]మరొక హీనమైన దృశ్యమేమంటే – యుద్ధ భూమిలోని మృత దేహాలు సమాధికి నోచుకోవు. ప్రకటన పుస్తకం 3లో కన్పించే "చనిపోడానికి నీవు యిష్టపడుతున్నావా?" అనే పాఠంలో యిద్దరు సాక్షుల మరణం మీద కామెంట్స్ చూడు. [36]Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 105. [37]ప్రకటన, పుస్తకం 4లో కన్పించే "మహా మోసగాడు" అనే పాఠంలో 13:11–17లపై నోట్సు చూడు. [38]ప్రకటన పుస్తకం 4లో కన్పించే "ఎన్నడూ లేని మరెన్నడూ ఉండబోని యుద్ధం" అనే పాఠాన్ని చూడు. 19, 20 అధ్యాయాల్లోని యుద్ధాలు కూడ ఆలాటివేయనే రుజువుకొరకు "దేవుని గొప్ప విందు" 19:17, 18లో ఉన్నది యెహెజ్కేలు 38, 39లో 20:8 కొరకు "గోగు, మాగోగు" అనే పేర్లను యిస్తుంది. [39]Beasley-Murray, 278. [40]Donald Guthrie, *The Revelation of John's Apocalypse* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1987), 102.

[41]Coffman, 451. [42]13:11–17లోని భూ మృగాన్ని అబద్ధ ప్రవక్తతో పోల్చి చూడు. [43]"ప్రాణంతోనే వేయబడిరి" అనే ప్రయోగాన్ని బట్టి లేఖనం యిద్దరు వ్యక్తులను గూర్చి మాట్లాడుతున్నట్టు రుజువు చేయ ప్రయత్నించేవారు, రెండు మృగములను యిద్దరు నిర్దిష్టమైన మనుష్యులని అంటారు. సింబాలిక్ అపొకలిప్టిక్ భాష సందర్భంలో, ఈ ప్రయోగం యొక్క అర్థమేమంటే, నాశన సమయంవరకు, ఆ రెండు మృగాలు ప్రభువును చురుకుగా ఎదిరిస్తున్నాయి అని. [44]అగ్ని/కాలుట (17:16; 18:8, 9, 18), గంధకము (9:17) అనేవి ఉన్నాయి గాని, "అగ్ని గంధకములతో మండు గుండము" అనేది లేదు. అగ్ని గుండము అనే చర్చ కొరకు "దుష్టత్వపు అంతము" మరియు "తీర్పును గూర్చి నీవు ఎరుగవలసిన అయిదు వాస్తవాలు" "Gehenna" అనేదాని మీద, తరువాత ఈ పుస్తకంలో కన్పించే 20:10, 14, 15లపై నోట్సు చూడు. [45]*Hades* అనే గ్రీకు పదాన్ని తర్జుమా చేయడానికి "నరకము" అని ప్రకటనలో నాలుగు సార్లు తర్జుమా చేయబడింది కాని, ముందుగా మనం చర్చించాం. *hades* అనేది మృతుల అదృశ్య లోకం, అది నిరంతరం శిక్షింపబడే చోటు కాదు (నరకం Gk.: *gehenna*). [46]Homer Hailey, *Revelation: An Introduction and Commentary* (Grand Rapids, Mich.: Baker Book House, 1979), 388. [47]Martin H. Franzmann, *The Revelation to John* (St. Louis, Mo.: Concordia Publishing House, 1976), 128. [48]Morris, 225-26నుండి సేకరింపబడింది. [49]"వీరు కూడ అగ్ని గుండములో ఎందుకు పడవేయబడలేదు" అని ఎవరైనా అడుగవచ్చు. వారు పడవేయబడతారు (20:15), కాని అపవాది అగ్నిగుండంలో పడవేయబడే శిఖరాగ్రపు క్షణంవరకు కాదు (20:10). [50]Warren W. Wiersbe, *The Bible Exposition Commentary*, vol. 2 (Wheaton, Ill.: Victor Books, 1989), 610.

[51]Beasley-Murray, 283. [52]William Hendriksen, *Lectures on the Last Things* (Grand

Rapids, Mich.: Baker Book House, 1951), 63. [53]నీవు దీన్ని ప్రసంగంగా వాడితే, ప్రభువునందు విశ్వసించి ఆయనకు లోబడునట్లుగా శ్రోతలను ప్రోత్సహించు (మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:37, 38). [54]Merrill C. Tenney, *Proclaming the New Testament: The Book of Revelation* (Grand Rapids, Mich.: Baker Book House, 1963), 96-98నుండి సేకరింపబడింది. [55]John Stacy, *Preaching Through Revelation* (Winona, Miss.: J. C. Choate Publications, 1983), 169-71నుండి సేకరింపబడింది.

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. పెండ్లి కుమారునివలె క్రీస్తు ప్రత్యక్షత కొరకు గత పాఠం యొక్క లేఖన భాగం మనలను సిద్ధపరచింది. దానికి బదులు ఆయన ఎలా ప్రత్యక్షమయ్యారు?
2. 19:11–21ని శ్రద్ధగా చదువు. ఈ వచనాలలోనుండి నీకు ఏలాటి యింప్రెషన్ కలుగుతుంది?
3. ప్రకటనలో ప్రభువు యొక్క నలుగురు శత్రువులు పరిచయం చేయబడిన క్రమము – దర్శనాన్ని వారు విడిచి వెళ్లిన క్రమమును రివ్యూ చేయి.
4. 19:11–21 ఉద్దేశం రెండు మృగాల పతనాన్ని చిత్రించడం, కాని దేని (లేక ఎవరి) మీద ఎంఫసిస్ పెట్టబడింది?
5. 11, 12, 13, మరియు 16 వచనాలలో కన్పించే ప్రభువైన యేసు యొక్క నాలుగు పేర్లు/ బిరుదులు చర్చించుము. "రాజులకు రాజు మరియు ప్రభువులకు ప్రభువు" అనేదానికి ప్రత్యేకమైన శ్రద్ధ చూపు. ప్రతి పేరు/బిరుదు యేసును అభినందించడానికి ఎలా సహాయపడుతుంది?
6. యేసు వర్ణన యొక్క యితర వివరాలను చర్చించు. ఈ పుస్తకంలో ముందుగా ఏ వివరాలు కన్పించాయి? ఏవి క్రొత్తవి?
7. 14వ వచనంలోని సైన్యం పరిశుద్ధులా లేక దేవదూతలా? ఇందులో వ్యత్యాసమేమైనా ఉందా?
8. 19:9లోని (విందుకు) భోజనానికిని, 19:17లోని భోజనానికిని తారతమ్యం చూడు.
9. 13వ అధ్యాయం చదివినప్పుడు, రెండు మృగాలను గూర్చి మనం ఏమి చెప్పామో రివ్యూ చేయి.
10. మృగమును దాని సైన్యమును ప్రభువుతోను ఆయన సైన్యంతోను యుద్ధం చేయ పోగయ్యారు, కాని మనం సామాన్యంగా ఉపయోగించే మాటల్లో లేఖనం "యుద్ధాన్ని" వర్ణించిందా?
11. మృగమును, అబద్ధ ప్రవక్తయు పతనమైన సంగతి చెప్పడానికి లేఖనంలో ఎంత స్థలం ఉపయోగింపబడింది? ఆ వర్ణన అంత క్లుప్తంగా ఎందుకు ఉందని తలంచుతావు?
12. "రాజులకు రాజును, ప్రభువులకు ప్రభువునైన" యేసుకు లోబడడం ఎందుకు ప్రాముఖ్యం?



యేసు, తెల్ల గుఱ్ఱం మీద నమ్మకమైనవాడును సత్యవంతుడైనవాడును (19:11)



**“యుద్ధం” యొక్క రెండవ వర్ణన (19:19–21)**



**మృగమును అబద్ధ ప్రవక్తయు అగ్నిగుండములో వేయబడుట**
**(19:20)**